# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు


సంపుటి : 01 | సంచిక : 94 | వరంగల్ | ఆదివారం, 21 నవంబర్ 2025 | పేజీలు : 02



**WANTED విలేకరులు కావలెను**

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






## వల్మిడి ఆలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పూజలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పుణ్యక్షేత్రమైన వల్మిడి రామాలయం ను జనగాం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ, అదనపు న్యాయమూర్తి సుచరిత సందర్శించారు. ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచలను అందజేశారు. అనంతరం ఆలయ చరిత్రను, అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుందర చార్యులు, పాలకుర్తి దేవస్థానం ఆలయ అర్చకుడు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ శర్మ, అనిత, సునీత కుమారస్వామి పాల్గొన్నారు.



## ఈ నెల 22 నాటి ప్రజావాణి రద్దు

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** ఈనెల 22వ తేదీన జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.ఈ నెల 22 న అన్ని గ్రామ పంచాయతీ లలో జరిగే మొదటి సమావేశం లో భాగంగా సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్ లు పర్యవేక్షణ చేయాలిసి ఉంటుందన్నారు. అందువల్ల ఈ నెల 22 న జరగాలిసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కోరారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** జాతీయ లోక్ అదాలత్ తో ప్రజలకు తక్షణ న్యాయం అందుతుందని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని పెద్దవంగర ఎస్ఐ చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ రోజు, రేపు జరిగే జాతీయ లోక్ అదాలత్ కమీషనరేట్ వ్యాప్తంగా నిర్వహించబడనుందన్నారు. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న మద్యం తాగి వాహనాలు నడుపుతూ, మరియు ల్యాండ్ సంబందించిన కేసులు, చీటింగ్ కేసులు, క్షణికవేశం లో కొట్టుకున్న కేసులు, యాక్సిడెంట్ కేసులు మరియు ఇతర కేసులు,ఇట్టి కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని సూచించారు.




# సోషల్ మీడియాలో బీఆర్ఎస్ ఫ్లెక్సీ వైరల్!

**బీఆర్ఎస్ ఫ్లెక్సీలో రాజయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫొటోలు**

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** జనగాం జిల్లా స్టేషన్ ఘన్ పూర్ లో బీఆర్ఎస్ నేతలు ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ ఆసక్తిగా మారింది. వారిద్దరి మధ్య కొంతకాలంగా మాటల యుద్ధం చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే టీ. రాజయ్య ఫొటోలను ఒకే ఫ్లెక్సీలో ఏర్పాటు చేయడంతో అది చూసిన వారంతా ఆశ్చర్యానికి గురిచేసింది. తిరుమలనాథ స్వామి దేవస్థాన నూతన బోర్డు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు వస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్వాగతం అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణల నేపథ్యంలో కడియం శ్రీహరి ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నట్టు స్పీకర్‌కు లిఖితపూర్వకంగా తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు ప్రాధాన్యం సంతరించకుంది. ఈ ఫ్లెక్సీలపై ఒకవైపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫొటో, మరోవైపు మాజీ ఎమ్మెల్యే, తాటికొండ రాజయ్య ఫొటోతో పాటు 'స్వాగతం సుస్వాగతం' అని రాసి ఉంది. సోషల్ మీడియాలో ఈ ఫ్లెక్సీల ఫొటోలు వైరల్ గా మారింది. కడియం శ్రీహరి గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే ఇటీవల అసెంబ్లీ స్పీకర్‌కు ఇచ్చిన లేఖలో తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నట్టు పేర్కొన్నారు. ఈ లేఖపై బీఆర్ఎస్ నేతలతో పాటు, రాజయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఫ్లెక్సీల ఏర్పాటు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.






## సమష్టి కృషితోనే కాంగ్రెస్ విజయం

- సర్పంచ్, ఉప సర్పంచ్లను సన్మానించిన యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి

2 లో

## పైసా ఖర్చు పెట్టకుండా సర్పంచ్‌గా గెలిపించారు



**పాలకుర్తి వాణి, సిరిసిల్ల :** ఎన్నికల్లో గెలుపొందటానికి నానా రకాల ఎత్తులు జిత్తులు చేస్తారు.. ఓటర్లను ఆకర్షించుకొనడానికి డబ్బుతో పాటు, మద్యం విచ్చలవిడిగా ఖర్చుపెట్టి గెలుపు పొందుతారు. ఈ మధ్యకాలంలో మద్యం డబ్బుతో పాటు ప లు రకాల బహుమతులు, అందిస్తూ ఓటర్లను ఆకట్టుకునే రీతిలో అభ్యర్థులు ఎన్నికల రంగంలో ఉన్నారు. కానీ పైసా ఖర్చు లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా గెలుపొంది ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలిచిన ఓ సర్పంచి.. వివరాలు.. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామ ప్రజలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆదర్శంగా నిలిచారు. ఏ పార్టీ మద్దతు లేకుండా, రూపాయి ఖర్చు పెట్టకుండా పోటీచేసిన మల్లుగారి పద్మ నర్సాగౌడ్ 2,483 ఓట్ల మెజారిటీతో సర్పంచ్ గెలిపించారు. 'సేవ చేస్తాను రూపాయి ఖర్చు పెట్టను' అంటూ ఎన్నికల బరిలోకి దిగిన పద్మకు 4,109 ఓట్లు పడ్డాయి. బ్యానర్లు, మైకులు లేకుండా కేవలం నమూనా బ్యాలెట్లు, నామినేషన్ ఖర్చును మాత్రమే ఆమె భరించారు.



# సమష్టి కృషితో కాంగ్రెస్ విజయం

## సర్పంచ్, ఉప సర్పంచ్లను సన్మానించిన యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సమిష్టి కృషి, కలిసికట్టుగా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ కు ఎదురులేదని నిరూపించారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టి పి సి సి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కొడకండ్ల మండలం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మెజార్టీ సంఖ్యలో విజయం సాధించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో త్వరలో జరిగే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లోను కొనసాగించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శనివారం మండలంలో నూతనంగా ఎన్నికైనటువంటి 17 మంది కాంగ్రెస్ సర్పంచ్లతో పాటు ఉపసర్పంచ్లను పాలకుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ కొడకండ్ల మండలంలో నాయకులు కార్యకర్తలు అంతా సమిష్టిగా కలిసికట్టుగా కృషిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులను కొనసాగించి మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని చాటి చెప్పాలని వారు కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 17 గ్రామాల సర్పంచులను వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచ్లను వారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మండల సీనియర్ నాయకులు యువజన నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచులకు సన్మానం

**పాలకుర్తి వాణి,పాలకుర్తి :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలకుర్తి మండలం లో గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచులను బి ఆర్ ఎస్ జిల్లా యువజన నాయకుడు బానోతు మహేందర్ నాయక్ సన్మానించారు. మేకల తండా గ్రామం లో లకవత్ స్వర్ణ సుధాకర్,పెద్ద తండా(బి) లకవత్ తిరుపతి నాయక్,.కృష్ణాపురం తండా గ్రామం బానోత్ రవీందర్ నాయక్, దుబ్బ తండా గ్రామం బానోత్ నరేష్ నాయక్ కొండపురం గ్రామం గడ్డం కిరణ్ కుమార్ ల ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లకవత్ సురేష్ నాయక్,లకవత్ వెంకట్ నాయక్ పాల్గొన్నారు.



# హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో అతిథి భోజనం

**పాలకుర్తి వాణి, నర్మెట :** జనగాం జిల్లా నర్మెట మండలం హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో అతిథి భోజనం విద్యార్థులకు ఏర్పాటు చేశారు.గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సాఫ్ట్వేర్ ఉద్యోగి దూసరి పవన్ కుమార్, అశ్విని దంపతులు తమ మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు చికెన్ స్వీట్స్ తో విందు భోజనాన్ని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ దాతలు ఏదైనా మనకు మంచి అనిపించేటప్పుడు ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో అతిథి భోజనం ఏర్పాటు చేయాలని, బంధుమిత్రులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి వంద మంది పేద విద్యార్థులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి తక్కువేం కాదని అన్నారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన, ఉపాధ్యాయులు పి.విద్యావతి,టీ. మరియమ్మ అంగన్వాడి టీచర్లు మమత ,సంధ్య ఆయాలు అనిత ,స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.





# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన తోటకూర రమేష్ అనారోగ్య సమస్యలతో మరణించగా, విషయం తెలుసుకున్న , 2002 2003,10వ తరగతి మిత్రులు కలిసి సుమారుగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోని తోటి మిత్రుడు మరణించడం చాలా బాధాకరమని, నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ కు ఇద్దరు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మా వంతుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పొర్ల కొమురయ్య, వీర బ్రహ్మచారి, బీ నరేష్, నీరటి కర్ణాకర్, వీ కిషన్, ఎన్ ప్రశాంత్, డి లక్ష్మి,, విజయ, వాసవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథ కళా పీఠం పురస్కార గ్రహీతల ఎంపిక

## డిసెంబర్ 31న పాలకుర్తిలో ప్రదానం




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలమైన జనగామ జిల్లా పాలకుర్తిలోని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక 202324 ద్వైవార్షిక పురస్కార గ్రహీతల ఎంపిక ప్రక్రియ పూర్తి అయింది అని పీఠం అధ్యక్ష కార్యదర్శులు డా. రాపోలు సత్యనారాయణ, ఇమ్మడి దామోదర్ ఒక ప్రకటనలో తెలిపింద్రు. సోమనాథ సాహిత్య పురస్కారంకు డా. దివాకర్ల రాజేశ్వరి (బెంగళూరు), "సోమనాథ సామాజిక శోధన పురస్కారం" కు డా. పండితారాధ్యుల సీత (ద్వారకా తిరుమల, ఏలూరు జిల్లా), "సోమనాథ రంగస్థల పురస్కారం" కు మోహన్ సేనాపతి (హైదరాబాద్), "పందిళ్ల శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వచ్ఛంద భాషా సేవ పురస్కారం" కు కోడిహళ్లి మురళీ మోహన్ (అనంతపురము జిల్లా), "వి చలపతి రావు సాహిత్య పురస్కారం" కు డా. చెన్నమనేని పద్మ (బోర్నపల్లి, జగిత్యాల జిల్లా), "బండారు తమ్మయ్య సాహిత్య పురస్కారం" కు డా. దామెర వెంకట సూర్యా రావు (విశాఖపట్టణం), "డా. రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కారం" కు బొడిగె సూర్య ప్రకాశ్ (లక్ష్మీనారాయణ పురం, పాలకుర్తి మండలం), దేవగిరి రాజయ్య స్మారక బిరుదు కు డా. కె. బాలస్వామి (మరికల్, నారాయణపేట జిల్లా) ఎంపికైనరు. శ్రీ రాపోలు ఆనంద భాస్కర్, డా. లింగంపల్లి రామచంద్ర, డా. టి. శ్రీరంగ స్వామి, డా. మార్గం లక్ష్మీనారాయణ (సమన్వయకర్త) లతో కూడిన న్యాయ నిర్ణాయక మండలి ఈ ఎంపిక చేసింది. 2025 డిసెంబర్ 31 బుధవారం నాడు పాలకుర్తిలో పురస్కార ప్రదానం చేయనున్నరు.

# పాలకుర్తి ఉపసర్పంచ్ గాదెపాక కుమార్ ఎన్నిక



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా గాదేపాక.కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన పాలకుర్తి గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ బలపరిచిన వార్డు సభ్యుడిగా గాదేపాక కిరణ్ గెలుపొందగా ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు.


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341